Www.telanganasahithi.com

RNI:TELTEL/2015/64477

తెలంగాణ సాహితి

TELANGANA SAHITHI TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

PUBLISHED FROME : MAHABUBNAGAR

విలేకరులు కావలెను

తెలంగాణ సాహితి దినపత్రిక నందు పనిచేయుటకు అర్హులైన పట్టణాలలో ఉన్న యువతీయువకులు, రాయన, అనుభవం ఉన్న జర్నలిస్టులుగా పనిచేయుటకు జిల్లా, మండల, నియోజకవర్గాలలో కావలెను. మీ పూర్తి బయోడేటాతో మా కార్యాలయం లేదా ఫోన్ నంబర్‌లో సంప్రదించగలరు.

తెలంగాణ సాహితి

తెలుగుదినపత్రిక

Contact : 8247569876

సంపుటి : 09 | సంచిక : 268 | బుధవారం 24 - 07 - 2024 | ఎడిటర్ :ఎం.మనోహర్ గౌడ్ | పేజీలు: 04 | వెల : 02/-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham

కొన్ని మెరుపులు.. మరికొన్ని విరుపులు

- కొన్ని ఆశలు..మరికొన్ని ఆకాంక్షలు
- 9 ప్రాధాన్య అంశాల ఆధారంగా బడ్జెట్
- వ్యవసారంగానికి పెద్దపీట వేస్తూ నిర్ణయం
- నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనపై దృష్టి
- స్థూలంగా బడ్జెట్ పరిమాణం రూ.48.21 కోట్లు
- మొత్తం ఆదాయం రూ.32.07 లక్షల కోట్లు
- పన్ను ఆదాయంఅంచనా రూ.28.83 లక్షల కోట్లు
- ద్రవ్యలోటు 4.9 శాతంగా ఉండవచ్చని అంచనా
- అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లు
- అమరావతి నిర్మాణానికి 15వేల కోట్లు కేటాయింపు
- పోలవరం పూర్తిచేసేందుకు వాగ్దానం
- బీహార్‌లో మౌళిక వసతుల కల్పనలకు భారీగా కేటాయింపులు
- బంగారం, ఫోన్స్ యాక్సరీస్‌పై సుంకాలు తగ్గింపు

మిగతాది 2 లో...

న్యూఢిల్లీ,జూలై23(ఆర్ఎన్ఎ): కొన్ని మెరుపులు..మరికొన్ని విరుపులు.. కొన్ని ఆశలు..మరికొన్ని ఆకాంక్షలతో ఎప్పటిలాగే ఉద్యోగుల ఇన్‌కమ్ ట్యాక్స్‌పై పెద్దగా సడలింపులు లేకుండా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రతిపాదనలను ప్రవేశ పెట్టారు. కేంద్ర ప్రభుత్వం 9 ప్రాధాన్య అంశాల ఆధారంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఆర్థిక వ్యవస్థలో అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా ప్రాధాన్య అంశాలను ఎంపిక చేసుకుంది. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, ఉద్యోగ కల్పన- నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక రంగం, పరిశోధన- ఆవిష్కరణలు, తయారీ-సేవలు, తర్వాత తరం సంస్కరణలు- ఈ తొమ్మిది అంశాలను ప్రాధాన్యంగా తీసుకున్నట్లు కేంద్రం ప్రకటించింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఏడోసారి బడ్జెట్

అసెంబ్లీ సమావేశాలు కుదించడం సరికాదు

హైదరాబాద్,జూలై23(ఆర్ఎన్ఎ): అసెంబ్లీలో మాట్లాడాలంటే ఎందుకు జంకుతున్నారని, సీఎం రేవంత్ రెడ్డిపై బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి ఫైర్ అయ్యారు. ప్రతిపక్షాల గొంతు వింటే ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడారు. ప్రతిపక్షాల దాడి నుంచి తప్పించుకునేందుకే నాలుగు రోజులు అసెంబ్లీ రన్ చేస్తున్నారని ఆరోపించారు. డిమాండ్స్ పై మూడు రోజులు మాత్రమే డిస్కషన్స్ పెట్టారు. 31 లోపు ద్రవ్య వనిమయ బిల్లు పాస్ కావాలంటే బడ్జెట్ సమావాఏశాలు ముందు పెట్టాలని తెలీదా? అని ప్రశ్నించారు. మూడు, నాలుగు రోజులు బడ్జెట్ సెషన్ పెట్టడం అప్రజాస్వామికమన్నారు. మేం 18 అంశాలు వారి దృష్టికి తీసుకెళ్లాం. అందులో ఒకటి, రెండు అంశాలే చర్చకు వచ్చే అవకాశం ఉందన్నారు. వ్యవసాయం, ఇరిగేషన్, సాగు నీరు, ఉద్యోగాల ఖాళీలు, విద్యా రంగ సమస్యలు, ఇలా 18 రోజులు రోజుకి ఒక్క అంశం మీద చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి పునాదుల మీద నడుస్తున్నదని విమర్శించారు. కాగా, ఈ నెల 31వ తేదీ వరకు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. 25వ తేదీన బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. 26, 28 తేదీల్లో అసెంబ్లీకి సెలవు ప్రకటించారు. 31వ తేదీన ద్రవ్య వినిమయ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలుపనుంది. రేపు పంటల రుణమాఫీపై చర్చ జరగనున్నట్లు సమాచారం.

బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

- ఒక్క కేటాయింపు కూడా లేకపోవడం దారుణం
- ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా మిగిలింది సున్నా
- స్వీయ అస్తిత్వమే మనకు శ్రీరామరక్ష అన్న కెటిఆర్

హైదరాబాద్,జూలై23(ఆర్ఎన్ఎ): తెలుగు కోడలు నిర్మలా సీతారామన్ తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఎపికి బడ్జెట్‌లో వరాల జల్లు

- అమరావతి నిర్మాణానికి 15వేల కోట్లు
- పోలవరం పూర్తికి బడ్జెట్‌లో హామీ

న్యూఢిల్లీ,జూలై23(ఆర్ఎన్ఎ): కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన ఏపీకి వరాల జల్లు కురిపించారు. రాష్ట్రానికి ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. రాజధాని అమరావతికి భారీ ఆర్థిక సాయం ప్రకటించారు. అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్లు కేటాయించినట్లు చెప్పారు. అవసరాన్ని బట్టి భవిష్యత్తులో మరిన్ని అదనపు నిధులు ఇస్తామని స్పష్టం చేశారు. అలాగే, పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి పూర్తిగా సాయం చేస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, రైతులకు పోలవరం జీవనాడి అని.. భారత ఆహార భద్రతకు పోలవరం ఎంతో

కెసిఆర్ అసెంబ్లీకి వస్తారా..రారా?

- ప్రస్తుతం రాజకీయా వర్గాల్లో ఇదే చర్చ
- బిఆర్ఎస్ ఎల్పీ భేటీకి ఐదుగరు ఎమ్మెల్యేల డుమ్మా

ఎమ్మెల్యే లాస్యనందితకు అసెంబ్లీ నివాళి

- సభలో సంతాప సిఎం రేవంత్ సంతాప తీర్మానం
- ఇలాంటి తీర్మానం ప్రవేశ పెట్టాల్సి రావడం బాధాకరం
- సాయన్న ఆశయాలను ముందుకు తీసుకు వెళతామని ప్రకటన
- కెటిఆర్, పలువురు మంత్రులు తదితరుల సంతాపం

గెలిచిన తర్వాత కంటోన్మెంట్ ప్రజలు, మహిళల తరఫున చిత్తశుద్ధితో

మిగతాది 2 లో...

హైదరాబాద్,జూలై23(ఆర్ఎన్ఎ): దివంగత ఎమ్మెల్యే లాస్యనందితకు తెలంగాణ శాసనసభ ఘనంగా నివాళి అర్పించింది. బడ్జెట్ సమావేశాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. సభ ప్రారంభం కాగానే.. కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత మృతికి సంతాపంగా సీఎం రేవంత్‌రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఇలాంటి బాధాకరమైన తీర్మానం ప్రవేశపెట్టాల్సి వచ్చినందుకు చింతిస్తున్నట్లు చెప్పారు. లాస్య నందిత తండ్రి సాయన్న తనకు అత్యంత సన్నిహితులు, ఆప్తులు. చాలా సంవత్సరాలు మేం కలిసి పనిచేశాం. ఎమ్మెల్యేలుగా ప్రజాక్షేత్రంలో పనిచేశాం. సాయన్న కంటోన్మెంట్ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే ఆయన మరణించడంతో తండ్రి వారసత్వాన్ని, బాధ్యతలను నెరవేర్చేందుకు ఆయన కుమార్తె లాస్య నందిత ప్రజాజీవితంలోకి వచ్చారు. ఎమ్మెల్యేగా

బడ్జెట్‌లో తెలంగాణపై వివక్ష..కక్ష

- తెలంగాణ పదం లేకుండానే బడ్జెట్
- పలుమార్లు ప్రధానికి కలిసి కోరినా గుండుసున్నా
- తెలంగాణపై ఉన్న కక్షను బయట పెట్టుకున్న మోడీ
- పోలవరం కోసం నిధులు ఇచ్చి...పాలమూరుకు ఇవ్వరా
- విభజన చట్టంలో తెలంగాణకు ఎందుకీ అన్యాయం
- తెలంగాణకు అన్యాయంపై అసెంబ్లీలో తీర్మానం
- పార్లమెంటులో ఎంపిలు నిరసన తెలియచేస్తాం
- కిషన్ రెడ్డి రాజీనామా చేసి నిజాయితీ నిరూపించుకోవాలి
- బడ్జెట్ కేటాయింపులపై సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు

హైదరాబాద్,జూలై23(ఆర్ఎన్ఎ): కేంద్రం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ 2047 బడ్జెట్‌లో తెలంగాణ పట్ల వివక్ష తో పాటు కక్షను కూడా ప్రదర్శించారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో ఎప్పుడూ ఇంతగా దగా జరగలేదన్నారు. తాము పలుమార్లు ప్రధానిని, కేంద్రమంత్రులను కలసి విన్నివించినా..ప్రధాని మోడీ పెద్దన్నగా అండగా ఉండాలని కోరినా తీవ్ర నిర్లక్ష్యం చూపారని మండిపడ్డారు. దీనిపై రేపటి శాసనసభలో కేంద్రానికి వ్యతిరేకంగా తీర్మానం చేస్తామని అన్నారు. అలాగే తమ నిరసనలు కొనసాగిస్తా మని అన్నారు. 8 సీట్లు ఇచ్చిన తెలంగాణ ప్రజల పట్ల మోడీ కక్ష సాధింపు చర్యలకు దిగారని, ఇందుకు నిరసనగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం మంత్రులు పొన్నం పరభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు తదితరులతో కలసి కేంద్ర బడ్జెట్‌పై ఆయన మీడియాతో మాట్లాడారు. బడ్జెట్‌లో తెలంగాణ అనే పదాన్నే నిషేధించారని మండిపడ్డారు. 'మా ప్రభుత్వంలోని మంత్రులు 18 సార్లు దిల్లీకి వెళ్లారు. తెలంగాణకు అవసరమైన నిధులు

బంగారం, వెండిలపై సుంకం తగ్గింపు

భారీగా తగ్గిన బంగారం ధరలు

హైదరాబాద్,జూలై23(ఆర్ఎన్ఎ): ఎన్డీయే ప్రభుత్వం మూడో దఫా తొలి బడ్జెట్‌లో బంగారం, వెండికి సంబంధించి కస్టమ్స్ డ్యూటీని భారీగా తగ్గించారు. దీంతో బంగారం ధర ఒక్కసారిగా పడిపోయింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం ముగిసే సమయానికి బంగారం ధర 10 గ్రాములకు దాదాపు రూ.4000 తగ్గింది. ముంబైలో బంగారం ధర రూ.3531 తగ్గింది. పూణెలో బంగారం ధర రూ.3526 తగ్గింది. జలగావ్‌లో బంగారం ధర 3వేలు తగ్గింది. గోండియాలో బంగారం ధర రూ.400, వాషిమ్‌లో రూ.2800 తగ్గింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు బ్జడెట్‌లో బంగారం, వెండిపై కస్టమ్స్ సుంకాన్ని తగ్గిస్తున్నట్లు ప్రకటించడంతో బంగారం, వెండి చౌకగా మారాయి. ఎందుకంటే దానిపై కస్టమ్స్ సుంకాన్ని 6శాతానికి తగ్గించారు. ఆ ప్రభావం వెంటనే బంగారం ధరలపై పడింది. బంగారం ధర రూ.4,000 తగ్గగా, వెండి ధర కూడా గణనీయంగా పడిపోయింది. ఓఅచీలో గోల్డ్ ఫ్యూచర్స్ ట్రేడింగ్ సమయంలో, మంగళవారం 10 గ్రాములకు రూ.72,850 స్థాయిని తాకింది. బంగారంపై కస్టమ్ డ్యూటీ తగ్గింపు ప్రకటన తర్వాత బాగా వడిపోయింది.

మిగతాది 2 లో...

Www.telanganasahithi.com
RNI:TELTEL/2015/64477
తెలంగాణ సాహితి
TELANGANA SAHITHI TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
PUBLISHED FROME : MAHABUBNAGAR
బుధవారం 24-07-2024
http://www.telanganasahithi.com

బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

మండిపడ్డారు. ఈసారికూడా ఏమైనా భారీగా నిధులు కేటాయిస్తారని ఆశించాం.. దక్కింది శూన్యం అని కేటీఆర్ అన్నారు. కేంద్ర బడ్జెట్‌పై కేటీఆర్ స్పందిస్తూ.. బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరమన్నారు. రూ. 48 లక్షలు ఇరవై ఒక్కవేల కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేశారు. తెలంగాణకు మరొకసారి దక్కింది గుండు సున్నానే అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విజన చట్టంలో దాదాపు 35 హామీల పైన నిర్ణయం తీసుకోవాలని గతంలో కేసీఆర్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. అనేకసార్లు అభ్యర్థిస్తూ లేఖలు కూడా రాశాం. ములుగు యూనివర్సిటీకి అదనపునిధులు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ.. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేదు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోలేవటం లేదు అని కేటీఆర్ తెలిపారు. ఐఐఎం సహా నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ వంటి కేంద్ర జాతీయ సంస్థలను ఇవ్వమని మేము కోరినప్పటికీ ఒక్కటి కూడా ఇవ్వలేదు. తెలంగాణ నుంచి ముంబై- నాగపూర్, బెంగళూరు- చెన్నై వంటి మార్గాల్లో పారిశ్రామిక కారిడార్లకు నిధులు అడిగినప్పటికీ వాటి గురించి స్పందన లేదు. మెగా పవర్ లూమ్ క్లస్టర్‌తో పాటు నూతన హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని అడిగిన కూడా కేంద్రం స్పందించలేదన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు వెళ్లి ఢిల్లీలో అడిగిన వాటిని కూడా పట్టించుకోలేదు. తెలంగాణకు మరోసారి ఈ కేంద్ర బడ్జెట్ దక్కింది గుండు సున్నా. తెలంగాణలో 16 స్థానాలను బీజేపీ, కాంగ్రెస్ వంటి జాతీయ పార్టీలకు ఇస్తే ఏం జరిగిందో తెలంగాణ ప్రజలు ఆలోచించాలి. 16 స్థానాలు ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు, బీహార్‌కి దక్కిన నిధులను చూసైనా తెలంగాణ ప్రజలు ఆలోచన చేయాలి. స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అన్న విషయాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరముంది. ఎందుకు ప్రాంతీయ శక్తులను బలోపేతం చేసుకోవాలో మరోసారి ఈ బడ్జెట్ తెలియజేస్తోందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఒక్క మాట కూడా పార్లమెంట్‌లో మాట్లాడలేదు. ఇదే గులాబీ కండువా కప్పుకున్న ఎంపీలు పార్లమెంట్‌లో గనుక ఉంటే కేంద్ర వ్యతిరేక వైఖరిని గట్టిగా వ్యతిరేకించే వాళ్ళు. 8 మంది ఎంపీలను ఇచ్చినా బీజేపీ ప్రభుత్వం గుడ్డు సున్నా నిధులు ఇచ్చినందుకు తెలంగాణ ప్రజలు తప్పకుండా బుద్ధి చెప్తారు. ఆంధ్రప్రదేశ్‌కు నిధులు ఎక్కువ ఇచ్చినందుకు మాకు ఏం బాధ లేదు. సోదర రాష్ట్రంగా వారికి వచ్చిన కేటాయింపులపైన, వారు బాగుండాలని కోరుకుంటున్నాం. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం పేరు చెప్పిన ప్రతిసారి ఎక్కడ కూడా తెలంగాణ అనే పదం ప్రస్తావించలేదు. రాజధాని అమరావతి కోసం, పోలవరంతో పాటు పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక నిధులు అందిస్తామని చెప్పారు. ఏపీ ఇండస్ట్రియల్ కారిడార్లకు ప్రత్యేక నిధులు ఇస్తామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన భారీ నిధుల పట్ల మాకు ఎలాంటి దుగ్ధలేదు.. సంతోషమే. కానీ ఆంధ్రప్రదేశ్, బీహార్‌కు మాత్రమే ఇచ్చి మిగిలిన 26 రాష్ట్రాలను చిన్న చూపు చూడడం నిజంగా బాధాకరం. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం పేరు చెప్పిన మీరు తెలంగాణ రాష్ట్ర డిమాండ్లను మాత్రం పట్టించుకోలేదు అని కేటీఆర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఎపికి బడ్జెట్‌లో వరాల జల్లు

కీలకమైనదని చెప్పారు. అలాగే, హైదరాబాద్ - బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి కూడా ప్రత్యేక నిధులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని స్పష్టం చేశారు. అలాగే, రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. ఏపీ విభజన చట్టానికి కట్టుబడి ఉన్నాం. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సాయం చేస్తాం. విభజన చట్టంలో పొందుపరిచినట్లుగా వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ఆర్థిక సాయం అందించడం సహా రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తాం.' అని విత్త మంత్రి పేర్కొన్నారు.

కెసిఆర్ అసెంబ్లీకి వస్తారా..రారా?

❖ మరో ఎమ్మెల్సీ చల్లా కూడా గైర్హాజరు

హైదరాబాద్,జూలై23(ఆర్ఎన్ఎ): ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారా..? లేదా..? అన్నది హాట్ టాపిక్ గా మారింది. అయితే ఈ సారి అసెంబ్లీకి వస్తారని జోరుగా ప్రచారం జరిగింది. మంగళవారం సమావేశాలు ప్రారంభమయ్యాయి. బీఏసీ సమావేశానికి ఆయనే హాజరవుతారని అంతా భావించారు. అయితే బీఆర్ఎస్ తరపున మాజీ మంత్రులు హరీశ్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి హాజరయ్యారు. సమావేశాల ఎజెండాపై చర్చించారు. అయితే కేసీఆర్ మాత్రం మధ్యాహ్నం తర్వాత తెలంగాణ భవన్ లో జరిగిన బీఆర్ఎస్ ఎల్పీ సమావేశానికి హాజరై ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. కొందరు పార్టీ నేతలు మాత్రం బడ్జెట్ రోజు అసెంబ్లీకి వస్తారని చెబుతున్నారు. అయితే హరీశ్ రావు మీడియాతో చేసిన చిట్ చాట్ లో కేసీఆర్ అసెంబ్లీకి వస్తారో లేదో..? చెప్పం.. అది మా స్ట్రాటజీ అంటూ దాటవేశారు. మధ్యాహ్నం తర్వాత తెలంగాణ భవన్ లో ఎల్పీ మీటింగ్ నిర్వహించిన కేసీఆర్ తొమ్మిది అంశాలపై సభలో చర్చించాలని సూచించారు. అయితే ఈ సమావేశానికి ఐదుగురు ఎమ్మెల్యేలు గైర్హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు అనారోగ్యం కారణంగా గైర్హాజరయ్యారు. ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న ఆలస్యంగా సమావేశానికి వచ్చారు. స్వయంగా పార్టీ చీఫ్ కేసీఆర్ హాజరైన సమావేశానికి ఐదుగురు ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలు డుమ్మా కొట్టడం బీఆర్ఎస్ పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అయితే, ఎల్పీ సమావేశానికి గైర్హాజరైన వారిలో కొందరు పార్టీ మారబోతున్నట్లు గత కొంత కాలంగా పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. కేసీఆర్ అధ్యక్షన జరిగిన బీఆర్ ఎస్ ఎల్పీ సమావేశానికి ఎమ్మెల్యేలు మాణిక్యరావు, కొత్త ప్రభాకర్ రెడ్డి, బండారు లక్ష్మారెడ్డి, పద్మారావు గౌడ్, తలసాని శ్రీనివాస్ గౌడ్ తోపాటు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి డుమ్మాకొట్టారు. సమావేశానికి హాజరుకాని వారు పార్టీ మారుతున్నారా ఏంటీ అనే సందేహాలు, చర్చ మొదలైంది.

బంగారం, వెండిలపై సుంకం తగ్గింపు

ఇప్పుడు బంగారం ధర 10 గ్రాములు రూ.68,500 స్థాయికి చేరుకుంది. ఇది కూడా చదవండి: ఃబీటణబి 2024: ఐదు కిలోల ఉచిత రేషన్ గడువు పెంపు.. **ఎందుకో తెలుసా?**
ఓ వైపు బంగారం ధర తగ్గగా, మరోవైపు వెండి ధర కూడా పడిపోయింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో వెండి ధర రూ.89,015కి చేరగా, అకస్మాత్తుగా రూ.4,740 తగ్గింది. ఇప్పుడు కిలో వెండి ధర రూ.84,275 తగ్గింది.ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రసంగంలో బంగారం, వెండిపై కస్టమ్స్ సుంకాన్ని 10 శాతం నుంచి 6 శాతానికి తగ్గించారు. ప్రాథమిక కస్టమ్ డ్యూటీ 5 శాతం, అగ్రి ఇన్‌ఫ్రా అండ్ డెవలప్‌మెంట్ సెస్ 1 శాతం. ఇది కాకుండా, ఎ÷-లాటినంపై ఇప్పుడు సుంకాన్ని 6.4 శాతానికి పెంచారు. దిగుమతి చేసుకునే ఆభరణాలపై కస్టమ్స్ సుంకాన్ని కూడా తగ్గించారు. బంగారం,వెండిపై కస్టమ్స్ సుంకం 6శాతానికి తగ్గించారు. ఇది దేశీయ ధరలను కూడా తగ్గించవచ్చు. ఇది బంగారం డిమాండ్‌ను పెంచుతుంది.

కొన్ని మెరుపులు..మరికొన్ని విరుపులు..

ప్రవేశపెడుతూ.. ఈ అంశాలను ప్రకటించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం లోక్ సభలో ప్రవేశ పెట్టారు. తొమ్మిది సూత్రాల ఆధారంగా బడ్జెట్‌రూపకల్పన చేసినట్లు చెప్పారు. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, ఉద్యోగ కల్పన, నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక రంగం, పరిశోధన, ఆవిష్కరణలు, తయారీ,సేవలు, తర్వాతతరం సంస్కరణలు.. ఈ తొమ్మిది సూత్రాల ప్రాధాన్యంగా తీసుకుని బడ్జెట్ రూపొందించినట్లు తన ప్రసంగంలో విత్త మంత్రి ప్రకటించారు. ఇక ఈ బడ్జెట్ మొత్తంలో వివిధ రంగాలన్నింటికి కలిపి రూ.48.21 లక్షల కోట్ల కేటాయింపులు చేశారు. అంటే స్థూలంగా బడ్జెట్ పరిమాణం రూ.48.21 కోట్లు. ఇందులో మొత్తం ఆదాయాన్ని రూ.32.07 లక్షల కోట్లుగా, దానిలో పన్ను ఆదాయాన్ని రూ.28.83 లక్షల కోట్లుగా చూపించారు. ఈ ఏడాది ద్రవ్యలోటు 4.9 శాతంగా ఉండవచ్చని అంచనా వేశారు. అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లుగా అంచనా కట్టారు. అదేవిధంగా నూతన పింఛన్ విధానంలో త్వరలో మార్పులు చేయనున్నట్లు తెలిపారు. బడ్జెట్‌లో రైతులు,యువతపై ఎక్కువ దృష్టి పెట్టారు. యూత్ కు 2 లక్షల కోట్లు కేటాయించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రకటించారు. మొబైల్స్, బంగారంపై కస్టమ్స్ డ్యూటీని తగ్గించారు. ఆదాయపు పన్ను శ్లాబులను సవరించారు. అయితే ఉద్యోగస్థులకు పెద్దగా ఉరట కల్పించలేక పోయారు. టాప్ 500 కంపెనీలలో కోటి మంది యువతకు 12 నెలల ఇంటర్న్ షిప్ అవకాశాలు కల్పించేనున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్న్ షిప్ భత్యంగా నెలకు రూ.5000, వన్ టైమ్ అసిస్టెన్స్ కింద రూ. 6000 ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇక కంపెనీలు ఇంటర్న్ షిప్ వ్యయంలో 12 శాతం భరించాల్సి ఉంటుంది. బీహార్, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై కూడా దృష్టి సారిస్తామని నిర్మలా సీతారామన్ అన్నారు. బీహార్ లో విమానాశ్రయాలు, మెడికల్ కాలేజ్ లు, క్రీడల మౌలిక వసతులు ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బీహార్, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను అభివృద్ధి పరుస్తామన్నారు. కాగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి రూ. 15000 కోట్లను కేటాయించారు. మొబైల్ ఫోన్లపై, యాక్సెసరీలపై, ఛార్జర్స్ పై 15 శాతం తగ్గింపు ఉంటుందన్నారు. ఉన్నత విద్య, దేశీయ సంస్థలకు రూ. 10 లక్ష ల కోట్లు కేటాయించారు. ఇకపోతే స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) లోటు 4.9 శాతం ఉండగలదన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 4.5 శాతం ఆర్థిక లోటుకే చేరుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. వచ్చే రెండేళ్లలో కోటిమంది రైతులను ప్రకృతి వ్యవసాయం దిశగా ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. కూరగాయల ఉత్పత్తి పెద్దఎత్తున చేపట్టేలా క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయం, అనుబంధ రంగాలకు భారీగా కేటాయింపులు చేశారు. ముఖ్యంగా సేంద్రీయ వ్యవసాయంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ. 1.52 లక్షల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. వచ్చే రెండేళ్లలో కోటి మంది రైతులు సేంద్రీయ వ్యవసాయంలోకి ప్రవేశించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వ్యవసాయంలో స్థిరమైన పద్ధతులు, డిజిటల్ మౌలిక సదుపాయాలు, ఉత్పత్తి పెంపుదలపై దృష్టి సారించామని.. ఆ దిశగా కార్యక్రమాలు చేపడతున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ తెలిపారు.అంతేకాదు.. వాతావరణ పరిస్థితులను తట్టుకునే, అధిక దిగుబడినిచ్చే ఉద్యానవన పంటలకు సంబంధించి 109 కొత్త వంగడాలను ప్రభుత్వం విడుదల చేయనున్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. వ్యసాయ రంగానికి కేటాయించిన రూ. రాష్ట్రాల భాగస్వామ్యంతో ప్రభుత్వం వ్యవసాయానికి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్టక్చర్‌ను ప్రోత్సహిస్తుందని ప్రకటించారు. ఇక గ్రామీణాభివృద్ధి కోసం రూ. 2.66 లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. వ్యవసాయ ఉత్పాదతకు పెంపొందించడానికి, వాతావరణాన్ని తట్టుకోగల రకాలను అభివృద్ధి చేయడానికి వ్యవసాయ పరిశోధన శాలను ఏర్పాటు చేయడంపై ప్రభుత్వం సమగ్ర సమీక్ష చేస్తుందన్నారు. ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన మధ్యంతర బ్జడెట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. నూనెగింజల ఉత్పత్తి కోసం ఒక వ్యూహాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. రైతుల ఆదాయం పెంచడం, వ్యవసాయ విలువను పెంచడం దిశగా ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మద్దతుతో పంట అనంతర కార్యకలాపాలలో పెట్టుబడులను ప్రోత్సహించడం, పాడి రైతులకు సాధికారత, నానో-డిఎపిని అన్ని వ్యవసాయ-వాతావరణ మండలాలకు విస్తరించడం, 5 ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్కుల ఏర్పాటు, ఆక్వాకల్చర్‌ను ప్రోత్సహించడానికి బ్లూ ఎకానమీ 2.0 ప్రారంభం, ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన అమలును వేగవంతం చేయడం, 11.8 కోట్ల మంది రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు కేంద్ర ఆర్థిక మంత్రి. చిన్న రైతును దృష్టిలో ఉంచుకుని ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను ప్రోత్సహించడంపై దృష్టి పెట్టారు. చిరు ధాన్యాలను పండించడం, స్టార్టప్‌లను ప్రోత్సహించడంపైనా ఫోకస్ పెట్టింది.భారతదేశ వ్యవసాయ రంగం వారసత్వ సమస్యలలో కొట్టుమిట్టాడు తూనే ఉంది. ఇప్పటికీ దేశ జనాభాలో అధిక శాతం మంది ప్రజలు దీనిపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అయినప్పటికీ, వ్యవసాయం సమర్థత లోపించి తక్కువ ఆదాయ వృత్తిగా మిగిలిపోయింది. వ్యవసాయ ఉపాధి అవకాశాలను సృష్టించడంతోపాటు వాణిజ్యీకరణ, వైవిధ్యీకరణ దిశగా పయనించాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు. మధ్యతరగతి ప్రజలుపై ప్రధానంగా ఫోకస్ చేయడం జరిగిందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దేశ వ్యాప్తంగా 4.1 కోట్ల మంది యువతీ, యువకులకు లబ్ది చేకూర్చేందుకు ప్రభుత్వం ఈ రంగాలపై దృష్టి సారిస్తుందని సీతారామన్ చెప్పారు. ఈ రంగాలలో పథకాలు, చర్యలు - ప్రస్తుతం ఉన్నవి, ప్రకటించబోయేవి అన్నింటికి కలిపి ఐదు సంవత్సరాల వ్యవధిలో రూ. 2 లక్షల కోట్ల నిధులను ఖర్చు చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించారు. ÷రానున్న ఐదేళ్లలో 20 లక్షలమందికి నైపుణ్యాభివృద్ధి సంస్థల ద్వారా శిక్షణ ఇవ్వనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించారు. నైపుణ్యాభివృద్ధి కేంద్రాలకు అవసరమైన రుణ సదుపాయం కల్పిస్తామన్నారు. భారతీయ విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులకు 3 శాతం వడ్డీ రాయితీ కల్పిస్తామన్నారు. స్వయం ఉపాధి పొందుతున్న చేతివృత్తి మహిళలకు రుణ సాయం పెంచుతున్నట్లు ప్రకటించారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధికి ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ఎంఎస్ఎంఈ క్లస్టర్లు నూతన సిడ్‌బీ బ్యాంకు బ్రాంచ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. ఎగుమతులు, ఎగుమతుల సేవలకు ప్రత్యేక ప్లాట్‌ఫాం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. 500 పెద్ద కంపెనీల్లో కోటి మంది యువతకు ఉద్యోగాల కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ క్రమంలో బీహార్, ఆంధ్రప్రదేశ్‌లకు ఈ బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించారు. ఈ నేపథ్యంలో బుద్ధగయ, రాజ్‌గిర్, వైశాలి, దర్భంగాలలో రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తామని ఆర్థిక మంత్రి తెలిపారు. బీహార్‌లో వివిధ రహదారుల ప్రాజెక్టుల కోసం రూ.26,000 కోట్లను బడ్జెట్ ప్రతిపాదించింది. బీహార్‌కు బహుపాక్షిక అభివృద్ధి సంస్థల సహాయంతో ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని చెప్పారు. బీహార్‌లో విమానాశ్రయాలు, వైద్య కళాశాలలు, క్రీడా మౌలిక సదుపాయాలను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని వెల్లడించారు. బీహార్‌లోని పీర్‌పైంటిలో 2400 మెగావాట్ల కొత్త పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడంతోపాటు విద్యుత్ ప్రాజెక్టులను రూ.21,400 కోట్లతో చేపట్టనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని హామీలను నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. రాష్ట్ర రాజధాని ఆవశ్యకతను గుర్తించి, బహుపాక్షిక ఏజెన్సీల ద్వారా ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని అందిస్తామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ. 15,000 కోట్లు కేటాయించబడతాయన్నారు. పోలవరం నీటిపారుదల ప్రాజెక్టుకు నిధులు సమకూర్చి పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆర్థిక మంత్రి తెలిపారు. ఈ క్రమంలో బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌ల సర్వతోముఖాభివృద్ధికి కేంద్రం 'పూర్వోదయ' పథకాన్ని కూడా తీసుకురానుంది. తూర్పు ప్రాంతంలో పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రభుత్వం సహకరిస్తుందని సీతారామన్ చెప్పారు.

ఎమ్మెల్యే లాస్యనందితకు అసెంబ్లీ నివాళి

పోరాడతారని భావించాం. కానీ దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో ఆమె మరణించారు. తలకు తీవ్ర గాయమై చనిపోయారని వైద్యులు చెప్పారు. ఆ కుటుంబానికి ప్రజలతో సత్సంబంధాలు ఉన్నాయి. కంటోన్మెంట్ ప్రజల హృదయాల్లో సాయన్న, లాస్య నందిత శాశ్వతంగా నిలిచిపోతారు. వారు చేయాలనుకున్న పనులను ఈ ప్రభుత్వం పూర్తిచేస్తుంది. ఆమె మృతిపట్ల సంతాపం ప్రకటిస్తున్నాను. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అని సీఎం రేవంత్ చెప్పారు. ఏడాది వ్యవధిలోనే తండ్రీకుమార్తెలు మృతిచెందడం చాలా బాధాకరమని భారాస ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. లాస్య నందిత మృతికి సంతాపంగా శాసనసభలో ప్రవేశపెట్టిన సంతాప తీర్మానంపై ఆయన మాట్లాడారు. సాయన్న మరణించిన తర్వాత ఆ కుటుంబానికి అండగా ఉంటామని అప్పటి సీఎం కేసీఆర్ సభలో హామీ ఇచ్చారు. దాని ప్రకారం పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆయన కుమార్తె లాస్య నందితకు అవకాశం కల్పించారు. రాజకీయాలకు అతీతంగా అందరితో సాయన్న కలిసి ఉండేవారు. తండ్రి ఆశీస్సులు, పార్టీ అండతో నందిత బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిచారు. ఆ తర్వాత నల్గొండ జిల్లాలో ఆమె ప్రయాణిస్తున్న వాహనానికి ప్రమాదం జరిగింది. ఆ సమయంలో లాస్య నందిత తీవ్ర మనోవేదనకు గురయ్యారు. ఆ తర్వాత ఆమె ఇంట్లో లిఫ్ట్ ప్రమాదం జరిగింది. అక్కడికి కొద్దిరోజులకే ఓఆర్ఆర్‌పై రోడ్డుప్రమాదంలో చనిపోయారు. వరుసగా పగబట్టినట్లే ఈ ఘటనలు జరిగాయి. మంచి వ్యక్తిత్వం, విద్యార్హతలు కలిగిన లాస్య నందిత ప్రజలకు ఎంతో సేవ చేస్తారని భావించాం. ఆ కుటుంబానికి అండగా ఉంటాం అని కేటీఆర్ అన్నారు. కంటోన్మెంట్‌లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన లాస్య నందిత.. తన నియోజకవర్గంలో మంచి పేరు సంపాదించాలనే తాపత్రయం, తపన ఆమెలో ఉండేదని ఎమ్మెల్యే వివేకానంద్ గౌడ్ గుర్తు చేశారు. లాస్య నందిత మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం. సాయన్న తన నియోజకవర్గం పేరుతోనే పిలవబడేవారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఆయన సుపరిచితుడు. అందరితో మంచి సంబంధాలు కలిగి ఉన్న వ్యక్తి. ఆయన బిడ్డలు కూడా ఎంతో చురుకుగా ప్రజాక్షేత్రంలో ఉండేవారు. ప్రజల మన్ననలు పొందారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత అందరిని ప్రత్యక్షంగా కలిసి, మీ అందరి సహకారం, సూచనలు, సలహాలు కావాలని అడిగేది. నియోజకవర్గంలో మంచి పేరు సంపాదించాలని తపనతో ఉండేది ఆమె అని వివేకానంద్ గౌడ్ పేర్కొన్నారు. నేను కొత్తగా ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పుడు సాయన్న సీనియర్ ఎమ్మెల్యే. హైదరాబాద్ పరిధిలోని మా 15 మంది ఎమ్మెల్యేల్లో వారు సీనియర్. ప్రభుత్వాన్ని ఈ విధంగా ప్రశ్నలు అడగాలి. ప్రజా సమస్యలు ఇలా లేవనెత్తాలని చెప్పి ప్రోత్సహించారు సాయన్న. సాయన్న ఎంతో అండగా ఉండేవారు. తనకు సాయన్న సహకారం అందించినట్లే నందితకు కూడా సహకారం అందించాలని అనుకున్నాం. కానీ ఆమె మరణించడం బాధాకరం. కవాడిగూడ కార్పొరేటర్‌గా గెలిచినప్పుడు కూడా ఆమె 150 మంది కార్పొరేటర్లతో కూడా మంచి పేరు సంపాదించుకున్నారు. జీహెచ్ఎంసీ జనరల్ బాడీ మీటింగ్‌లో కూడా లాస్య నందిత సేవలను గుర్తు చేసుకున్నారు. ఆమె ఎంతో అంకితభావంతో పని చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా. బీఆర్ఎస్ పార్టీ తరపున ఆమె కుటుంబానికి అండగా ఉంటాం అని ఎమ్మెల్యే వివేకానంద్ గౌడ్ స్పష్టం చేశారు. కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత మన నుంచి దూరం కావడం బాధాకరమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. తొలిసారిగా అసెంబ్లీకి ఎన్నికైన లాస్య నందిత మృతి చెందడం బాధాకరం. తన తండ్రి సాయన్న ఆశయాలు నెరవేర్చాలని లాస్య నందిత రాజకీయరంగ ప్రవేశం చేశారు. లాస్యనందిత ప్రజా సేవ చేయాలనే ఆత్రుతతో ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. ఎమ్మెల్యేగా గెలిచారు. కానీ మనం నుంచి దూరమైంది. అతి చిన్న వయసులో శాసనసభలో అడుగుపెట్టిన నందితకు పెద్దలంటే ఎంతో గౌరవం ఉండేది. నిజంగా హడావిడిగా ఉంటూ సందడి చేసేది ఆమె. నందిత మృతిపట్ల సంతాపం తెలియజేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. పలువురు మంత్రులు, ప్రతిపక్ష నేతలు దివంగత నేత, కంటోన్మెంట్ మాజీ ఎమ్మెల్యే సాయన్న కుటుంబాన్ని గుర్తుచేసుకున్నారు. ఆమె తండ్రి దివంగత మాజీ ఎమ్మెల్యే సాయన్న చనిపోయిన ఏడాదిలోపే లాస్య కూడాచనిపోవడం చాలా బాధాకరం అన్ని విచారం వ్యక్తం చేశారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సభను బుధవారానికి వాయిదా వేసారు.

బడ్జెట్‌లో తెలంగాణపై వివక్ష..కక్ష

ఇవ్వాలని స్వయంగా నేను ప్రధానికి విజ్ఞప్తి చేశా. కానీ, తెలంగాణ పదం పలకడానికి కేంద్రం ఇష్టపడటం లేదు. మొదటి నుంచి ప్రధాని మోదీ తెలంగాణ పట్ల కక్ష కట్టారు. ఇప్పటి వరకు ఆర్ఆర్ఆర్‌కు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఏ రంగానికీ సహకారం అందించలేదు. వికసిత్ భారత్‌లో తెలంగాణ భాగం కాదని ప్రధాని అనుకుంటున్నారు. బడ్జెట్‌లో బిహార్, ఏపీని మాత్రమే పట్టించుకున్నారు. ఇతర రాష్ట్రాలను పట్టించుకోలేదు. 8 సీట్లు ఇచ్చి తెలంగాణ ప్రజలు భాజపా పట్ల వివక్ష చూపలేదు. 8 సీట్లు ఇవ్వడం వల్లే మోదీ ప్రధాని కుర్చీలో ఉన్నారు. తెలంగాణకు ఐఐఎం ఇవ్వలేమని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లేఖ రాశారు. అలాంటప్పుడు కేంద్రమంత్రిగా కిషన్‌రెడ్డి ఎందుకు కొనసాగుతున్నారు? కేంద్రమంత్రి పదవి కోసం కిషన్‌రెడ్డి.. తెలంగాణ హక్కులను మోదీ వద్ద తాకట్టుపెట్టి ప్రజలను మోసం చేస్తున్నారు. పోలవరానికి నిధులిచ్చిన కేంద్రం.. పాలమూరు-రంగారెడ్డికి ఎందుకు నిధులు ఇవ్వట్లేదు?తెలంగాణపై కేంద్రం చూపించే వివక్ష మంచిది కాదు'అని సీఎం రేవంత్ అన్నారు. తెలంగాణకు ఎలాంటి కేటాయింపులు లేకపోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు. తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష చూపిందని మండిపడ్డారు.

Www.telanganasahithi.com
RNI:TELTEL/2015/64477
తెలంగాణ సాహితి
TELANGANA SAHITHI TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
PUBLISHED FROME : MAHABUBNAGAR
బుధవారం 24-07-2024
http://www.telanganasahithi.com

1500 కేజీల నల్ల బెల్లం పట్టివేత

అచ్చంపేట,జులై 22(తెలంగాణ సాహితి),: నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని రంగాపూర్,గ్రామంలో ఎక్సైజ్ అధికారులు సోమ వారం రోజు నల్ల బెల్లం డంపును పట్టుకున్నారు. దాదాపుగా 1500 కేజీల నల్ల బెల్లం స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. నల్ల బెల్లం వ్యాపారులపై కేసు నమోదు చేసినట్లుఅధికారులు తెలిపారు. అనుమతి లేకుండా నల్ల బెల్లం ను వ్యాపారులు విక్రయిస్తే వారి పై కఠిన చర్యలు తీసుకుంటా మని వారు తెలిపారు.ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్ఐ సతీష్, కానిస్టేబుల్ ఉష, నవీన్ఆంజనేయులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించి నల్ల బెల్లం పట్టుకున్నట్లు వారు తెలిపారు.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దు చేసే దిశగా కేంద్ర బడ్జెట్

బి కె యం యు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్.

హైదరాబాద్(తెలంగాణ సాహితి) పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతా రామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే దిశగా కేటాయింపులు జరిగాయని భారత్ ఖేత్ మజ్దూర్ యూనియన్ (బి కె యం యు) రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ ఆరోపించారు.గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలను ఆదుకోవడంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కీలక పాత్ర పోషిస్తుందని ఇలాంటి పథకాలకు అరకొరగ కేవలం 88 వేల కోట్ల నిధులను కేటాయించిందని ఇలా చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించడం సాధ్యం కాదని, ఉపాధి హామీ పథకం లక్ష్యం నెరవేరదని అన్నారు.దేశ వ్యాప్తంగా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతూ బ్రతుకు భారమై కుటుంబ పోషణ కోసమైనా 14 కోట్ల మంది ఉపాధి హామీ జాబ్ కార్డులు కలిగిన కూలీలు ఉన్నారని, ఇదే కాకుండా రోజు రోజుకు కూలీల సంఖ్య పెరుగుతుందని ఇలాంటి పరిస్థితుల్లో బడ్జెట్ కేటాయింపులు రెట్టింపు స్థాయిలో ఉండాలి తప్ప నామ మాత్రంగా పెంచుతే ఉపాధి హామీ కూలీలకు పని దొరుకదని ఆవేదన వ్యక్తం చేశారు.దేశ వ్యాప్తంగా ఉన్న కష్ట జీవులకు ,వ్యవసాయ కూలీలకు చేతినిండా పని కల్పించాలనే లక్ష్యంతో యుపిఏ ప్రభుత్వం హయాంలో పోరాడి సాధించుకున్న మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ను కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం కేంద్ర బడ్జెట్లో సరిపోను నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తూ పనిలో అనేక ఆంక్షలు పెడుతూ ఉపాధి కూలీలను పనికి దూరం చేస్తూ కోట్లాది మంది పొట్ట గొట్టే విధంగా ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా రద్దు చేసేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. సంపన్నుల కోసం పని చేసే నరేంద్ర మోడీ ప్రభుత్వం చర్యల వల్ల ప్రస్తుత పరిస్థితుల్లో ఉపాధి హామీ పథకం కోన ఊపిరి లో ఉందని ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేసుకొని ఉపాధి కూలీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని బడ్జెట్ కేటాయింపులు జరుపాలని సృజన్ కుమార్ హితువు పలికారు

దివ్యాంగులకు అండగా ఉందాం

షాద్ నగర్ /తెలంగాణ సాహితి /జులై 23 దివ్యాంగులకు ఉచితంగా బస్సు పాసులు అందించిన కేశంపేట్ మండల మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి.కేశంపేట మండలంలోని అర్హులైన దివ్యాంగులందరికీ సుమారుగా 400 బస్సు పాసులు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతు దివ్యాంగులకు అన్నివేళలా అండగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ కేశంపేట్ మండల ఇంచార్జ్ సూరమోని యాదయ్య, విహెచ్పిఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు యాదమ్మ, విహెచ్పిఎస్ మండల మహిళా ఇంచార్జ్ మమత, హైదరాబాద్ టిఎస్ఆర్టిసి వన్ డిపో పి.హెచ్.సి బస్సు పాస్ ఇంచార్జ్ శ్రీరామ్, మాజీ సర్పంచ్ శివయ్య, నర్సింలు, యాదయ్య, బాబయ్య, సత్యం, లక్ష్మయ్య, టైలర్ యాదయ్య, శంకర్, రామచంద్రయ్య, రామచంద్ర, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కరా నీవు రాసిన రాజ్యాంగాన్ని పరిరక్షించాలి.

అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్

వనపర్తి(తెలంగాణ సాహితి) వనపర్తి లోని పలు సమస్యలపై అధికారులకు ప్రజాప్రతినిధులకు సంవత్సరాలుగా వినతి పత్రాల ద్వారా విన్నవించుకున్నా వారు సమస్యలపై స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉండడాన్ని ఖండిస్తూ మీకు ఈ వినతి పత్రం అందిస్తున్నాము.పాలిటెక్నిక్ కళాశాల భవనం మరమ్మత్తులు, పాత బస్టాండ్ ఓపెన్ చేసి అక్కడున్న పూల షాపు వారికి జీవనోపాధి కల్పిస్తూ.మిగిలిపోయిన రోడ్డు వెడల్పు చేయాలని, అవినీతి అక్రమాలు చేస్తున్న అవినీతిపరులపై చర్యలు తీసుకోవాలని, అప్పనంగా మున్సిపల్, మరియు హాస్పిటల్ కు సంబంధించిన పాత సామాన్లు అమ్ముకున్న వారిపై చర్యలు తీసుకోవాలని, అఖిలపక్ష ఐక్యవేదిక పలుమార్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ ఈరోజు మీకు వినతి పత్రాన్ని సమర్పించడం జరుగుతున్నది. అలాగే వర్గ విభేదాలతో అభివృద్ధి కుంటి పడుతుందని వాటిని కూడా నివారించి ఏకతాటిపై వచ్చి అభివృద్ధికి పాటుపడాలని లేని ఎడల ప్రభుత్వ చీఫ్ సెక్రటరీకి మరియు హైకోర్టుకు పిల్ వేస్తామని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తున్నది.అన్ని కుల సంఘాలతో అన్ని పక్షాలతో మాట్లాడిన తర్వాత ఆగస్టు 15 తర్వాత నిర్ణయం తీసుకుని పై పనుల మొదలు పెట్టకుంటే ధర్నాలు దీక్షలు చేపడతామని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ తో పాటు టీ.జే.ఎస్ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాషా, రాష్ట్ర తెలుగు యువత నాయకులు కొత్త గొల్ల శంకర్, సిపిఐ నాయకులు రమేష్, నాయకులు బొడ్డుపల్లి సతీష్, గౌని కాడి యాదయ్య తదితరులు పాల్గొన్నారు

దేశ అభివృద్ధికి పెద్దపీట వేసిన బడ్జెట్ .

మహబూబ్ నగర్(తెలంగాణ సాహితి) భారతదేశాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా 48.21 లక్షల కోట్లతో ఈ బడ్జెట్ ను రూపొందించడం జరిగిందని బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్ అన్నారు. గత పదేళ్ళలో భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని, ఈ అభివృద్ధిని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ బడ్జెట్ ఉందని ఆయన వ్యాఖ్యానించారు. గ్రామాలలో అభివృద్ధి, మౌళిక వసతుల నిర్మాణానికి 2.66 లక్షల కోట్లతో కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఆయన గుర్తు చేశారు. హైదరాబాద్ – బెంగళూర్ కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయించడం చాలా ఆనందంగా ఉందని బండారి శాంతికుమార్ హర్షం వ్యక్తం చేశారు. భారతదేశ అభివృద్ధిని, ప్రజల సంక్షేమాన్ని పరిగణనలోకి తీసుకోని ఈ బడ్జెట్ ను తయ్యారు చెయ్యడంతో దేశ ప్రజలందరూ అభినందిస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. పట్టణాభివృద్ధికి, వ్యవసాయ, మానవ వనరుల అభివృద్ధికి ఈ బడ్జెట్ అధిక ప్రాధాన్యతను ఇచ్చిందని బండారి శాంతికుమార్ స్పష్టం చేశారు.

సీఎంఆర్ టార్గెట్స్ పూర్తి చేయాలి.

కలెక్టర్ విజయేందిర బోయి.

మహబూబ్ నగర్(తెలంగాణ సాహితి) సి.ఎం.అర్ డెలివరీ సకాలంలో నిర్దేశించిన సమయం లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో రైస్ మిల్లర్ లు,పౌర సరఫరాల అధికారులతో సి.ఎం.అర్ డెలివరీ పై జిల్లా కలెక్టర్. విజయేందిం బోయి, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు తో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని రైస్ మిల్లర్లకు అందరికీ ఐ.డి.ఓ.సి. మీటింగ్ హాల్లో వానాకాలం సీజన్ (ఖరీఫ్) 2023-24 లో 55 శాతం సీఎంఆర్ పూర్తి చేసినట్లు,యాసంగి(రబీ)సీజన్ కు సంబంధించి 25% పూర్తి అయినట్లు తెలిపారు. 2023-24 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి కస్టమ్ మిల్లింగ్ బియ్యం (ఎఫ్.సి.ఐ)మిగిలిన వాటిని రోజువారీగా,వారం వారీగా లక్ష్యాన్ని నిర్దేశించి ఆగస్టు నెల 15వ తారీకు లోపల మిల్లర్లు డెలివరీ చేయాలని ఆమె ఆదేశించారు.జిల్లా పౌరసరఫరాల అధికారి, పౌరసరపరాల మేనేజర్ డిఎం (సి.ఎస్) మరియు డిటి (ఎన్ఫోర్స్మెంట్స్) నిరంతర పర్యవేక్షణ జరిపి త్వరితగతిన సీఎంఆర్ టార్గెట్స్ పూర్తి చేయాలని ఆదేశించారు.అదేవిధంగా మిల్లర్లకు సీఎంఆర్ మొదలుపెట్టి త్వరగా ఎఫ్.సి.ఐ కి డెలివరీ చేయాలని ఆదేశించారు.ఈసమావేశం లో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్,పౌర సరఫరాల సంస్థ డి.ఎం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

ఎడతెరపి లేకుండా కురుస్తున్నవర్షాలకు ప్రజలుఅప్రమత్తంగా ఉండాలి.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న,:ఉప్పునుంతల ఎస్సై. లెనిన్

అచ్చంపేట, జులై 23,(తెలంగాణ సాహితి): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోనిఉప్పునుంతల మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో మంగళవారం ఎస్సీ కాలనీ ఎస్సై లెనిన్ పర్యటించారు. గత కొన్ని రోజుల నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్నవర్షాలకు గ్రామస్తులుఅప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ, ఇలాంటి సమయాల్లో చెట్ల కింద, విద్యుత్ స్తంభాలు,తీగల కింద, పాత ఇండ్ల కింద,ఉండరాదని,పూరిగుడిసెలు, మట్టి మిద్దెలను సందర్శించారు. పూరి గుడిసెలో నివాసం ఉంటున్న కుటుంబాలను,సందర్శించి,వారిసమస్యలను ఆయన అడిగితెలుసుకున్నారు.వర్షాలకారణంగా గుడిసెలు, మట్టి మిద్దెలలోఉండరాదని అవసరమైతే గ్రామంలో ప్రభుత్వ భవనంలోఉండాలనిసూచించారు.గ్రామంలో ఉన్న నాయకులకు సూచన చేస్తూ గ్రామాల్లో ఇండ్లు లేని పేదలను గుర్తించి ఇలాంటి వారికి ముందుగా ఇండ్లు వచ్చేలా చొరవతీసుకోవాలని అన్నారు. అలాగే గ్రామాల్లో ఎలాంటి అసంఘటిత కార్యక్రమాలుజరగకుండా చూడాలని,సామాజిక బాధ్యత కల్గిన నాయకులు, యువకులు తెలుపుతూ చొరవ తీసుకోవాలని.గ్రామంలో యువకులు ఎక్కడ డ్రగ్స్ కానీ గంజాయి కానీ తీసుకోకుండాచూడాలనిఅనుమానం ఉంటే వెంటనే పోలీసులకుసమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచులుగుండెమోని.లింగమయ్య, వేణుగోపాల్ రెడ్డి, నాయకులు గుద్దటి బాలరాజు,జైపాల్ రెడ్డి,సమద్,బాలయ్య, జహంగీర్,శంకర్,గౌడ్, తదితరులుపాల్గొన్నారు.

మతిస్థిమితం లేని వ్యక్తితో అవస్థ పడుతున్న విద్యార్థులు.

- విద్యార్థులను పాఠ శాలకుపంపించాలంటే ఆందోళన ను వ్యక్తం చేస్తున్న తల్లి దండ్రులు
- అధికారుల దృష్టికి తీసుకుపోయినా పరిష్కారం కాని సమస్య
- భయాందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు

అచ్చంపేట, జులై 23,(తెలంగాణ సాహితి),: నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల పరిధి లోని లింగోటం గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు భయాందోళనలకు గురవుతున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పాఠశాలకు సంబంధం లేని వ్యక్తి అదే పాఠశాల ఆవరణలో నివాసం ఉంటున్న ఒక మతిస్థిమితం లేని వ్యక్తి విద్యార్థుల తో పాటు మహిళా ఉపాధ్యాయులను కూడా భయాందోళనలకు గురిచేస్తున్నాడని, ఇంతటితో ఆగకుండా బాలికలు మూత్ర శాలకు వెళ్లకుండా దారికి అడ్డంగా ఉంటూ అసభ్య పదజాలంతో దూషిస్తూ విద్యార్థులను భయ భ్రాంతులకు గురిచేసున్నాడని తల్లిదండ్రులు ఆందోళనచెందుతున్నారు. ఇతని కారణంగా పిల్లలకి జరగరాని సంఘటనలు జరిగితే ఎవరు భాధ్యత తీసుకుంటారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థులను పాఠశాలకు పంపించాలంటే భయపడుతున్నారు. ప్రభుత్వం ఒక వైపు ప్రభుత్వ పాఠ శాలలో అన్ని వసతులు కల్పించి మంచి స్థాయికి తీసుకెళ్ళాలని ఆలోచిస్తుంటే సంబంధిత అధికారులకు కొన్ని చోట్ల విషయాలు తెలిసినా చర్యలు తీసుకోలేని పరిస్థితులు ఉన్నాయి. చిన్నప్పటి నుంచే విద్యార్థులు బాగుపడాలంటే నాన్యమై న విద్యను అందించే పని లో విద్యాశాఖ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ పూర్తి స్థాయిలో అధికారులు ప్రయత్నాలు చెయ్యడం లేదనే విమర్శలు కూడా ఉన్నాయి. ఇప్పటి కయినా సంబంధిత అధికారులు ప్రయత్నం చేసి అవాంఛనీయ సంఘటనలు జరగక ముందే తగిన చర్యలు తీసుకొని విద్యాధికారులు ప్రభుత్వ పాఠశాలలకు అధిక సంఖ్యలో విద్యార్థులు వెళ్ళే విధంగా వసతులు, నాన్యమైన విద్య ను అందించే విధంగా అడుగులు వేయాలని విద్యార్థులు , తల్లిదండ్రులు, జిల్లా విద్యాధికారుల ను

Www.telanganasahithi.com
RNI:TELTEL/2015/64477
తెలంగాణ సాహితి
TELANGANA SAHITHI TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
PUBLISHED FROME : MAHABUBNAGAR
బుధవారం 24-07-2024
http://www.telanganasahithi.com

మహిళలకు మాన, ప్రాణ రక్షణ లేదా

ఉమెన్ పోర్స్, జమాయతె ఇస్లామేహింద్ సభ్యుల ఆవేదన

కావలి తెలంగాణ సాహితి జూలై 23 : మహిళలకు సమాజంలో మాన, ప్రాణ రక్షణ లేకుండా పోయిందని పుట్టిన పసికందు నుంచి కాటికి కాలు చాపే ముసలి వారి దాకా అత్యాచారాలు, అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్ చాకలకొండ శారద, జమాయతె ఇస్లామేహింద్ సెక్రటరీ ఫాతిమాలు ఆరోపించారు. మంగళవారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు మీడియా సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో జులై నెలలోనే ఐదు మంది మైనర్ బాలికలపై అత్యాచారాలు జరిగాయని, కొందరిని చంపివేశారని తెలిపారు. విజయనగరం జిల్లాలో ఈనెల 9 తేదీన 5 నెలల పసికందుపై అత్యాచారం చేశారంటే ఈ సమాజం ఏమైపోతుందో ప్రభుత్వాలు ఆలోచించాలని కోరారు. దీనికి ముఖ్య కారణం స్మార్ట్ ఫోన్ లో అశ్లీలత వీడియోలు చూడడం, మద్యం, గంజాయి లాంటి మాదక ద్రవ్యాలు సేవించి మగాళ్లు మృగాలుగా మారుతున్నారని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అలానే ఈ నెలలోనే ఏలూరులో 16 ఏళ్ళ బాలికను అదృశం చేసి అనేకమంది రేప్ చేసి చంపేయబడిందని తెలిపారు. అలానే నందికొట్కూరులో 9 ఏళ్ల బాలిక పార్కులో ఆడుకుంటుండగా బాలికను ప్రేరేపించి రేప్ చేసి అనంతరం చంపివేసి గోతములో కుక్కి నదిలో పడవేశారని తెలిపారు. గుంటూరు జిల్లా పత్తిపాడులో కూడా ఇలాంటి ఘటన జరిగిందని అన్నారు. ఇలాంటి సంఘటనలు భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని అన్నారు. ఆడపిల్లలుగా పుట్టడమే నేరమా, ఆడపిల్లలను కనడమే నేరమా అనే అలోచన వస్తుందని తెలిపారు. మానవజాతి ఎటు పోతుందని ఆవేదన వ్యక్తపరిచారు. పశుపక్షాలు లకు, జంతువులకు ఆడ అనే లింగమే లేకపోతే ఆ జీవరాశులు అభివృద్ధి చెందలేవని తెలిపారు. ఇలాంటి ఘటనకు పాల్పడుతున్న యువతను, మగాళ్లను ప్రభుత్వాలు కఠినంగా శిక్షించాలని కోరారు. అలానే ప్రస్తుతం హై స్కూల్స్ లో విద్యార్థులకు విద్యతోపాటు నైతిక బోధన, మానవ సమాజ విలువలను తెలిసేటట్లు అధ్యాపకులు పిల్లలకు తెలియజేయాలని అన్నారు. గతంలో మాకు మా అధ్యాపకులు సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాలు, అన్యాయాలపై తెలియజేసి సమాజ విలువలను తెలిపేవారని అన్నారు. ఇప్పటి పరిస్థితులలో ఇటువంటివి జరగడం లేదని వాటిపై ప్రభుత్వాలు దృష్టి సాధించాలని అన్నారు. అలానే పిల్లలకు తల్లిదండ్రులు సమాజంలో జరిగే నేరాలు, విధ్వంసక చర్యలు అత్యాచారాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు మంత్రులు, ఎమ్మెల్యేలు పిల్లలు వేసుకునే డ్రెస్ కోడ్ గురించి విమర్శిస్తున్నారని అది సరైన పద్ధతి కాదని తెలిపారు. ఇలాంటి ఘటనకు కారణము సినిమాలలో హీరోయిన్లు అర్ధనగ్న డ్రస్సులు వేసుకొని ఐటం సాంగ్ లకు డ్యాన్సులు చేయటం, ఈ సినిమాలను ప్రదర్శించుకోవడానికి ప్రభుత్వాలు అనుమతులు ఇవ్వడం, మరోపక్క టచ్ ఫోన్లోలో అశ్లీలత వెబ్సైట్లను నియంత్రించక పోవటనికి ప్రభుత్వాలే కారణమని తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వాటిని నియంత్రించాలని కోరారు. ఈ సమాజంలో మాన, ప్రాణకు రక్షణ లేవు కనుక మహిళలారా కదలి రండి ఈరోజు ఎక్కడో జరిగిందని చూస్తూ ఊరుకోంటే రేపు మన ఇంట్లోనే జరగవచ్చని మన గళం వినిపించేందుకు మహిళలతో పాటు ప్రజాస్వామ్యవాదులు, స్వచ్ఛంద సేవా సంస్థలు అన్ని ఏకమై మన గళాన్ని వినిపించాలని కావలి ఉమెన్స్ ఫోర్స్ తరపున అందరికీ ఆహ్వాన పలుకుతున్నామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ఫోర్స్ టి. లక్ష్మి మరియు జమాయతె ఇస్లామే హింద్ సభ్యులు నూర్జహాన్, సుమయ్య, సఖినా తదితరులు పాల్గొన్నారు

రైల్వే ఎంప్లాయ్ ఆఫ్ ది మంత్

భద్రత అవార్డులను రైల్వే ఉద్యోగులకు ప్రధానం చేసిన రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్

భారీ వర్షాల దృష్ట్యా భద్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్ష.

సికింద్రాబాద్ / కంటోన్మెంట్ తెలంగాణ సాహితి జూలై 23 : దక్షిణ మధ్య రైల్వేలోని వివిధ డివిజన్ లలోని సిబ్బంది తమ విధి నిర్వహణలో చురుకుదనం మరియు అంకితభావాన్ని ప్రదర్శించి నందుకుగాను 08 మంది ఉద్యోగులకుఎంప్లాయ్ ఆఫ్ ది మంత్ భద్రతా అవార్డులను సికింద్రాబాద్‌లోని రైలు నిలయంలోజరిగిన భద్రతా సమీక్షా సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ అందజేశారు. ఈ సమీక్షా సమావేశంలో దక్షిణ మధ్య రైల్వేకు చెందినఆరు డివిజన్లు సికింద్రాబాద్, హైదరాబాద్,విజయవాడ,గుంతకల్, గుంటూరు,నాందేడ్కు చెందిన డివిజనల్ రైల్వే మేనేజర్లు (డీఆర్ఎంలు) వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.సికింద్రాబాద్ డివిజన్ నుండి 01,విజయవాడ డివిజన్ 01,గుంతకల్ డివిజన్ 05 మరియు నాందేడ్ డివిజన్ 01 ఎంప్లాయ్ ఆఫ్ ద మంత్" భద్రతా అవార్డులను అందజేశారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ అవార్డు గ్రహీతల విధుల నిర్వహణలోవారి చిత్తశుద్ధి మరియు నిబద్ధతకు అభినందించారు.ఈ అవార్డులు భద్రతా విధానాలను అనుసరించడంలో ఇతర ఉద్యోగులను ప్రేరేపిస్తాయని,అలాగే రైళ్లను సురక్షితంగా నడిపేందుకు రైల్వేలకు కుడా ఎంతో సహాయపడతాయని ఆయన పేర్కొన్నారు.అరుణ్ కుమార్ జైన్ జోన్ లో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా తీసుకోవాల్సిన భద్రతా జాగ్రత్తలపై సమీక్షించారు. రైల్వే ట్రాక్పై 24/7 గస్తీ నిర్వహించడం పటిష్టం చేయాలని మరియు ట్రాక్‌కి సమీపంలో ఉన్న వంతెనలు, ఆర్.ఓ.బి,ఆర్ యూ బి లు నీటి కుంటల వద్ద శ్రద్ధ వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అలాగే రైల్వే వంతెనల వద్ద నీటి ప్రవాహ స్థాయిలను పర్యవేక్షించాలని, ముఖ్యంగా గుర్తించిన ప్రమాద ప్రదేశాలలో ల్యాండ్ స్లైడింగ్‌పై నిఘా ఉంచాలని ఆయన ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా జోన్ లో నెల రోజుల పాటు ప్రత్యేక సేఫ్టీ డ్రైవ్‌లు నిర్వహించాలని అధికారులందరినీ ఆదేశించారు. అరుణ్ కుమార్ జైన్ ప్రయాణికుల సౌకర్యాలపైన,రైల్వే సిబ్బందికి సరైన విశ్రాంతి ఇవ్వడానికి ఖచ్చితమైన ప్రణాళిక అమలు చేయాలని డివిజనల్ రైల్వే మేనేజర్లందరికీ సూచించారు.

బి..కొత్తకోట ఉపాధి హామీలో అవకతవకలు

మొక్కలు నాటకనే బిల్లులు

ఉపాధి సిబ్బందికి అక్షింతలు-రికవరీ ఉపాధి హామీని దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు

బి.కొత్తకోట జులై 23 తెలంగాణ సాహితి : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీలో భాగంగా మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయావరణంలో బహిరంగ ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. పిడి మద్దిలేటి, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, ఏపీడి మధుబాబుఆధ్వర్యంలో బి. కొత్తకోట మండలంలోని 15 గ్రామ పంచాయతీలకు సంబంధించి చేపట్టిన ఉపాధి హామీ పనులు ఇందుకు ఎన్ని నిధులు ఖర్చు చేశారో సామాజిక తనిఖీ బృందం పంచాయతీల వారీగా వివరంగా ప్రతి పనికి సంబంధించిన నివేదికలు గ్రామ సభకు చదివి వినిపించారు.గట్టు పంచాయతీలో హార్టికల్చర్ మొక్కలు నాటినట్లు సృష్టించి బిల్లులు చేసుకున్న సంఘటన పై పిడి ఉపాధి హామీ సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేసి రికవరీకి ఆదేశించారు. మొటుకుపల్లిలో 52 మొక్కల గుంతలకు మొక్కలు నాటకనే బిల్లు చెల్లించినట్లు ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ 52 గుంతలకు గాను సుమారు 50 వేల రూపాయలు పైగా చెల్లించడం జరిగిందన్నారు.దీనిపై పిడి ఫీల్డ్ ఆఫీసర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు .01-04-2023-నుండి31-03- 2024 వరకు జరిగిన సామాజిక తనిఖీకిలో భాగంగా ఈ పనులు చేపట్టినట్లు ప్రజా వేదిక సందర్భంగా తెలియజేశారు. ఇందులో దాదాపు కోట్ల రూపాయల వరకు గుర్తించిన పనులపై ఖర్చు చేసినట్లు వారు సభ వేదిక సాక్షిగా ప్రజలకు ప్రజా ప్రతినిధుల సమక్షంలో తెలపడం జరిగింది.ఈ సందర్భంగా డ్వామా పిడి,టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు,వేంట్లు,విషయంలో అసహనం వ్యక్తం చేశారు.మస్టర్ల విషయంలో సక్రమంగా లేకపోతే ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని ఆయన వారిని హెచ్చరించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మండల వ్యాప్తంగా జరిగిన పనులపై ఆయన ఆరా తీయడం జరిగింది.అదేవిధంగా ఎక్కడైతే పనులు జరిగాయో ఆపనుల వద్ద పనులకు సంబంధించిన నేమ్ బోర్డులు ఏమయ్యాయి అని ఆయన ఉపాధి సిబ్బందిని నిలదీశారు. పద్ధతులు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని ఆయన వారిని హెచ్చరించడం జరిగింది. అంతేకాకుండా పెన్షన్లపై ఆడిట్ నిర్వహించడం జరిగింది. సోషల్ ఆడిట్లో ఇంకా ఏమైనా అనర్హులు పింఛను తీసుకోకుండా ఉంటే ప్రజాప్రతినిధులు గాని ఆ ఊరి గ్రామ ప్రజలు ఫిర్యాదులు చేస్తే వాటి పైన కూడా చర్యలు తీసుకుంటామని పిడి డిఆర్డిఏ తెలిపారు.అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ,ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు సంబంధించిన పండ్ల తోటల పెంపకం, పశుగ్రాసం పెంపకం, సెరికల్చర్ తోటల పెంపకం, ఫారం పాండ్లు నిర్మాణం, మొక్కలు నాటి సంరక్షించడం,వంట కాలువల మరమ్మత్తులు వంటి వాటిపై దృష్టి సారించి రైతులకు ఉపయోగపడే విధంగా పనులు చేపట్టాలని గ్రామీణ ఉపాధి హామీ సిబ్బందికి తెలిపారు.కాగా మండల అభివృద్ధి అధికారి ఎస్ నూర్జహాన్ ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ బహిరంగ ప్రజావేదిక కార్యక్రమంలో ఏపీఓ మంజుల, ప్రజా ప్రతినిధులు, పలు శాఖలకు చెందిన అధికారులు, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు,ప్రభుత్వ అధికారులు ఉపాధి హామీ మేట్లు. ఉపాధి కూలీలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

ఆంధ్రప్రదేశ్ కు కేంద్ర బడ్జెట్లో పెద్దపీట

ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సాధించిన ఘనత

రాయచోటి టీడీపీ పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్ వలి

తెలంగాణ సాహితి రాయచోటి: మంగళవారం కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘనత అని రాయచోటి టీడీపీ పట్టణ అధ్యక్షుడు బోనమల ఖాదర్ వలి అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఏడాది బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ పునర్ నిర్మాణానికి రూ. 15,000 కోట్లు, ఏపీకి జీవనాడి పోలవరం ప్రాజెక్టుకి అధికనిధులుకేటాయింపు ,వైజాగ్ చెన్నై పారిశ్రామిక కారిడార్ నిర్మాణానికి అధిక నిధులు కేటాయింపు, వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ, ప్రకాశం జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రగతికి అనుభవజ్ఞుడైన పాలకుడు అవసరాన్ని గుర్తించి ప్రజలు అద్భుతమైన రీతిలో పట్టం కట్టి నందుకు ప్రతిఫలం నేడు ఏపీ రాష్ట్రానికి కేంద్రం బడ్జెట్లో లభిస్తున్న ప్రాధాన్యతే తార్కాణం అని ఆయన పేర్కొన్నారు

శాప్ వైస్ చైర్మన్ ను కలిసిన తైక్వాండో శ్రీను

విజయవాడ, తెలంగాణ సాహితి జులై 23: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (శాప్) వైస్ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ మనజీర్ జిలాని సమూన్ ఐఎఎస్ ను ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు తైక్వాండో శ్రీను మంగళవారం విజయవాడలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలో తైక్వాండో క్రీడ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని శాప్ మేనేజింగ్ డైరెక్టర్ ను కోరడం జరిగింది

ఇడమడక ఉపసర్పంచ్ రాజీనామా

దువ్వూరు తెలంగాణ సాహితి జూలై 23: కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం దువ్వూరు మండల పరిధిలోని ఇడమడక గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ ముద్దం వెంకట సంజీవ తన వ్యక్తిగత కారణాలవల్ల మంగళవారం దువ్వూరు ఎంపీడీవో సుగుణశ్రీకి తన రాజీనామాపత్రాన్ని అందివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో దువ్వూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బోరెడ్డి వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ ముద్దం వెంకటేశ్వర్లు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాస్ యాదవ్, ముద్దం వెంకటరమణ, చింతలపూడి రమేష్ యాదవ్, ముద్దం గోపాల్, ముద్దం వెంకటసుబ్బయ్య, పంగా రాజా తదితరులు పాల్గొన్నారు

చంద్రబాబు సాధించిన ఘనత కేంద్ర బడ్జెట్లో ఏపీకి పెద్దపీట

రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు

తెలంగాణ సాహితి,రాయచోటి: కేంద్రప్రభుత్వం మంగళవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఏపీకి పెద్దపీట వేసిందంటే అది రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు సాధించిన ఘనత అనిరాష్ట్రటిడిపికార్యనిర్వాహక కార్యదర్శి,టిటిడి పాలక మండ లి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ ఏడాది బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ పునర్ నిర్మాణానికి రూ. 15,000 కోట్లు,ఏపీకి జీవ నాడి పోలవరం ప్రాజెక్టుకి అధిక నిధులు కేటాయింపు ,వైజాగ్ చెన్నై పారిశ్రామిక కారిడార్ నిర్మాణానికి అధిక నిధులు కేటాయింపు, వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ, ప్రకాశం జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయిం చడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రగతికి అనుభవజ్ఞుడైన పాలకుడు అవసరాన్ని గుర్తించి ప్రజలు అద్భుతమైన రీతిలో పట్టం కట్టి నందుకు ప్రతిఫలం నేడు ఏపీ రాష్ట్రానికి కేంద్రం బడ్జెట్లో లభిస్తున్న ప్రాధాన్యతే తార్కాణం అని సుగవాసి ప్రసాద్ బాబు చెప్పారు.

బహిరంగ మద్యపానం చేస్తె కఠిన చర్యలు తప్పవు

దువ్వూరు తెలంగాణ సాహితి జూలై 23 : బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం చేస్తె ఇకపై కటకటాలు లెక్కించాల్సిందే. కడప జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు దువ్వూరు ఎస్ఐ శ్రీనివాసులు మందుబాబులపై దృష్టి సాదించారు.ఈ మద్య కాలం లో చాలా మంది బహిరంగంగా మద్యం తాగుతూ, తాగిన మత్తులో మద్యం బాటిల్లను ఇష్టారాజ్యంగా రోడ్లపై, పొలాల్లో ఎక్కడ పడితే అక్కడ బాటిల్లను పగులగొట్టడంతో ఆ పరిసరాల్లో పాదచారులకు, రైతులకు ఇబ్బందికర వాతావరణం సృష్టిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎస్ఐ శ్రీనివాసులు స్టేషన్ సిబ్బంది, పంచాయతి సిబ్బందితో కలిసి దువ్వూరు చుట్టుపక్కల మందుబాబులు మద్యం తాగుతున్న ప్రదేశాలను గుర్తించి అక్కడ ధాడులు నిర్వహించి మందుబాబులపై కేసు నమోదు చేయడంతో పాటు అక్కడ ఉన్న మద్యం సీసాలను, సీసా ముక్కలను తొలగించారు . ఇకపై బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు

Edited. Printed. Published & Owned By M.Manohargoud. Printed at Mythri Printing Press Beside DCC Bank Telangana Chowrastha. Mahabubnagar. Telangana, and Published at H.No.LIG14 indastriyal Quarters. Mettugada. Mahabubnagar. Telangana. Editor, M. MANOHARGOUD.RNI No. TELTEL/2015/64477.Cell; 9912461515,8247569876. Email; telanganasahithi@gmail.com